పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

# 114. అన్ నాస్

మక్కాలో అవతరించబడింది. 6 ఆయత్‌లు, ఒక రుకూ ఉన్నాయి.

## 114. అన్ నాస్

**ఆయత్‌లు : 6** **అవతరణ : మక్కాలో**

పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

(1) చెప్పండి : నేను మానవుల ప్రభువు శరణు వేడుతున్నాను.

(2) అంటే ప్రజల నిజ చక్రవర్తిని

(3) ప్రజల సత్యమైన ఆరాధ్య దైవాన్ని

(4) దైవం పేరు వినగానే వెనక్కుపోయే దురాలోచనలు కల్పించే షైతాను కీడు నుండి

(5) వాడు ప్రజల హృదయాల్లో దురాలోచనలు కల్పిస్తాడు.

(6) వాడు జిన్నులలోని వాడయినా మనష్యుల్లోని వాడయినా.

رُكُوعُهَا 1 سُوْرَةُ النَّاسِ مَكِّيَّةٌ 114 آيَاتُهَا 6

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

قُلۡ اَعُوۡذُ بِرَبِّ النَّاسِۙ ﴿1﴾

مَلِكِ النَّاسِۙ ﴿2﴾

اِلٰهِ النَّاسِۙ ﴿3﴾

مِنۡ شَرِّ الۡوَسۡوَاسِ ۙ الۡخَنَّاسِ ۖ ﴿4﴾

الَّذِىۡ يُوَسۡوِسُ فِىۡ صُدُوۡرِ النَّاسِۙ ﴿5﴾

مِنَ الۡجِنَّةِ وَالنَّاسِ ﴿6﴾ ع 1 6 39

1 – 6 వాక్యాలు

వరుస క్రమం ప్రకారం దివ్య ఖుర్‌ఆన్ ఆరంభం అయి సూరయె ఫలఖ్, సూరయె నాస్‌లతో సమాప్తమవుతుంది. ఇక ఆరంభం, అంతాల ఔచిత్యంపై దృష్టి సారించండి. ఆరంభంలో బిస్మిల్లాహ్ (అల్లాహ్ పేరుతో) రబ్బిల్ ఆలమీన్ (సకల లోకాల ప్రభువు) అర్రహ్మానిర్రహీమ్ (కరుణించేవాడు, కనికరించేవాడు), మాలికి యౌమిద్దీన్ (తీర్పుదినానికి యజమాని) అంటూ దాసుడు స్తోత్రం చేసి విన్నవించుకుంటున్నాడు. నేను దాస్యం నీకే చేస్తున్నాను. సహాయం కోసం నిన్నే వేడుకుంటున్నాను. నాకు కావలసిన గొప్ప సహాయం నాకు సన్మార్గం చూపు. జవాబుగా అల్లాహ్ తరఫు నుండి సన్మార్గం చూపడానికి పూర్తి ఖుర్‌ఆన్ ఇవ్వబడుతుంది. ఖుర్‌ఆన్ ఈ మాటలతో పూర్తి అవుతోంది. దాసుడు ఆకాశానికి ప్రభువు, మానవుల ప్రభువు, మానవుల స్వామి అయిన అల్లాహ్‌తో విన్నవించుకుంటున్నాడు. నేను ప్రతి ప్రాణి నుండి ఎదురయ్యే విపత్తు నుండి, ప్రతి కీడు నుండి భద్రంగా సురక్షితంగా ఉండటానికి నిన్నే శరణుకోరుతున్నాను. ప్రత్యేకించి జిన్నులు, మానవులలోని షైతానుల నుండి నీ శరణు కోరుతున్నాను. సన్మార్గ సాధనలో అవి అన్నింటికన్నా ఎక్కువ అడ్డంకులు కలిగిస్తాయి. ఈ ఆరంభంతో పాటు ఇలా ముగింపు కావటంలోని ఔచిత్యం దృష్టిగల వారెవరూ ఎరుగనిది కాదు.

–: సమాప్తం :–